Follow: www.varadhi.net

డిజిటల్ న్యూస్

Telangana I AP

# వారధి

TELUGU DIGITAL NEWS

సోమవారం
20 జనవరి, 2025

సంపుటి 01 ၊ సంచిక 07
పేజీలు: 1





దీప్తిని సన్మానిస్తున్న చిరంజీవి, పుల్లెల గోపిచంద్, చాముండేశ్వరినాథ్

# పరుగుల రాణి దీప్తికి జేజేలు



దీప్తిని అభినందిస్తున్న
పుల్లెల గోపిచంద్ తల్లి సుబ్బరావమ్మ, భార్య లక్ష్మి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన జివాంజి దీప్తి పరుగు పందెంలో అద్భుతంగా రాణిస్తోంది. ఆమెలోని ప్రతిభను గుర్తించిన జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ నాగపురి రమేశ్ క్రీడల్లో ప్రోత్సహించారు. దీంతో ఆమె పోటీల్లో పాల్గొంటే పతకం సాధించే స్థాయికి చేరింది. భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ సారథ్యంలో మరింత రాటుతేలింది. 2022 సెప్టెంబర్‌లో వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్‌లో స్వర్ణ పతకం సాధించింది. పారిస్‌లో జరిగిన పారాలింపిక్స్‌లో కాంస్యం సాధించడంతో కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డుతో సత్కరించింది. తనలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తోన్న వారందరికీ జివాంజి దీప్తి కృతజ్ఞతలు తెలిపింది. తమ గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పరుగు పందెంలో అద్భుతంగా రాణిస్తున్నందుకు అభినందించారు.



తెలంగాణ రాష్ట్రంలోని మారుమూల గ్రామానికి చెందిన జివాంజి దీప్తి పారీస్‌లో జరిగిన పారాలింక్స్‌లో కాంస్య పతకం సాధించింది. నేడు దేశ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచింది. అంతేకాకుండా భారత ప్రభుత్వం అర్జున అవార్డు రావడంతో జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ నాగపురి రమేశ్, భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ తదితరులు అభినందనలు తెలిపారు.







## మరిన్ని పతకాలు సాధించాలి

దీప్తికి అర్జున అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. ఆమె మరిన్ని పతకాలు సాధించాలని కోరుకుంటున్నాను. నేటి క్రీడాకారులకు దీప్తి స్ఫూర్తిగా నిలిచింది. క్రీడలతో ఏదైనా సాధ్యమే అని మరోసారి నిరూపించింది. పారాలింక్స్‌లో పతకం సాధించి గ్రామానికి, రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చింది.

పుల్లెల గోపి చంద్, భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్



## మెరుపు వేగం గమనించా

పరుగులో ఆమెలోని మెరుపు వేగం గమనించాను. ఆమెకు పరుగు పందెంలో మరింత శిక్షణ ఇస్తే రాణిస్తుందని భావించా. బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్ సౌజన్యంతో శిక్షణ పొంది మేటి క్రీడాకారిణిగా పరిణితి చెందింది. పోటీ ఏదైనా పతకం సాధిస్తుండడం గర్వంగా ఉంది.

నాగపురి రమేశ్, జూనియర్ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్

www.varadhi.net
varadhi digital news